చెన్నూర్ : స్వీట్లు పంచుతున్న బీఆర్ఎస్ నాయకులు

భీమారంలో..

బీఆర్ఎస్ శ్రేణుల సంబురాలు

- మ్యానిఫెస్టో విడుదల, విప్ బాల్క సుమన్‌కు బీ ఫామ్ ఇవ్వడంపై హర్షం
- పటాకులు కాల్చి, మిఠాయిలు పంచిన నాయకులు, కార్యకర్తలు

మందమర్రిలో పటాకులు కాలుస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

చెన్నూర్, అక్టోబర్ 15: ప్రజలకు మరింత చేరువయ్యేలా అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోపై హర్షం వ్యక్తం చేస్తూ చెన్నూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద గల చౌరస్తాలో పటాకులు కాల్చారు. స్వీట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నవాజుద్దీన్, కౌన్సిలర్లు రేవెల్లి మహేశ్, తుమ్మ రమేశ్, దోమకొండ అనిల్, మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుడు అయూబ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మానికరౌతు శంకర్, బీఆర్ఎస్ నాయకులు మేడ సురేశ్‌రెడ్డి, నాయిని సతీశ్, ఆరీఫ్, పెండ్యాల లక్ష్మణ్, మానిశెట్టి శ్రీనివాస్, జడల మల్లేశ్, రమేశ్, అఖిల్, ముత్యాల సత్యవతి, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ తల్లి విగ్రహం చౌరస్తాలో..

చెన్నూర్ పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం చౌరస్తాలో ఆదివారం చెన్నూర్, అస్సాద్ మండలాల బీఆర్ఎస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున టపాసులు కాల్చి, స్వీట్లను పంపిణీ చేశారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాలలు వేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లెల దామోదర్‌రెడ్డి, ఎంపీపీ మంత్రి బాపు, జడ్పీటీసీ మోతె తిరుపతి, వైస్ ఎంపీపీ వెన్నపురెడ్డి బాపురెడ్డి, మాజీ జడ్పీటీసీ బెల్లంకొండ కరుణాసాగర్‌రావు, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

భీమారంలో..

భీమారం, అక్టోబర్ 15 : మ్యానిఫెస్టోతో పాటు బీఆర్ఎస్ నుంచి చెన్నూర్‌కు ప్రభుత్వ విప్ బాల్క సుమన్ కు పార్టీ బీఫాం ఇవ్వగా బీఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చెరుకు సరోత్తమరెడ్డి తో పాటు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కలగూర రాజ్ కుమార్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో పటాకులు కాల్చి, స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ సర్పంచ్‌లు గద్దెరాంరెడ్డి, దర్శనాల రమేశ్, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు పర్తిరెడ్డి మహేశ్వర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూక్యా రాజ్ కుమార్ నాయక్, మాజీ జడ్పీటీసీ జర్పుల రాజ్ కుమార్ నాయక్, బీఆర్ఎస్ నాయకులు పోడెటి రవి, రాజేశ్వర్ రెడ్డి, భూక్యా రాజు నాయక్, నవీన్ నాయక్, జలంపల్లి తిరుపతి, జనంపల్లి సమ్మయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దాసరి మధునయ్య తదితరులున్నారు.

కోటపల్లిలో..

కోటపల్లి, అక్టోబర్ 15 : కోటపల్లి మండల కేంద్రంతో పాటు పారుపల్లిలో బీఆర్ఎస్ శ్రేణులు సంబురాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ పెద్దపోలు సాంబాగౌడ్, రైతు బంధు సమితి మండల కన్వీనర్ గుర్రం రాజన్న, పీఏసీఎస్ వైస్ చైర్మన్ వాల వెంకటేశ్వర్ రావ్, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు మారిశెట్టి విద్యాసాగర్, సర్పంచ్‌లు పెద్దింటి పున్నంచంద్, గోనె సత్యనారాయణ, దాగామ రాజు, మండల నాయకులు గాదె శ్రీనివాస్, మంత్రి రామయ్య, పాలపుపు చంద్రు, దుర్గం కృష్ణదాస్, పూరెళ్ల సతీశ్, కంకణాల సంపత్ రెడ్డి, కొట్టె నారాయణ, రాగం స్వామి, దుర్గం ప్రదీప్, ఆసంపల్లి సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మందమర్రిలో..

మందమర్రి, అక్టోబర్ 15: మందమర్రి పట్టణంలో గల బీఆర్ఎస్ బీ1 కార్యాలయం వద్ద బీఆర్ఎస్ శ్రేణులు ఆదివారం సంబురాలు నిర్వహించారు. చెన్నూర్ నియోజక వర్గ అభ్యర్థిగా ప్రభుత్వ విప్, చెన్నూర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ బీ ఫారం అందుకున్న సందర్భంగా పట్టణంలోని బీఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకులు, కార్యకర్తలు బాణసంచా కాల్చి, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ ఎన్నికల ఇన్‌చార్జి, టీబీజీకేఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జే.రవీందర్, పట్టణ ఇన్‌చార్జి బత్తుల శ్రీనివాస్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మందమర్రి మండలంలో

మందమర్రి రూరల్, అక్టోబర్ 15: మందమర్రి మండల పరిధిలోని గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఆదివారం సంబురాలు నిర్వహించారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో విడుదలతో పాటు చెన్నూర్ నియోజకవర్గం అభ్యర్థిగా ప్రభుత్వ విప్, చెన్నూర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్‌కు నియోజక వర్గ అభ్యర్థిగా బీఫారం అందజేసిన సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బాణసంచ కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వేల్పుల రవి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్యాతనపల్లి మున్సిపాలిటీలో..

రామకృష్ణాపూర్, అక్టోబర్ 15: క్యాతనపల్లి మున్సిపాలిటీలోని రాజీవ్‌చౌక్‌లో పట్టణ ఇన్‌చార్జి గాండ్ల సమ్మయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ విద్యాసాగర్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు పటాకులు కాల్చి, స్వీట్టు పంచిపెట్టి సంబురాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పాలక వర్గ సభ్యులు జాడి శ్రీనివాస్, పుల్లూరి సుధాకర్, అనిల్‌రావు, నాయకులు రామిడి కుమార్, అలుగుల సత్తయ్య, గండి కుమార్, యువ నాయకులు గాజుల చంద్రకిరణ్, గోనె రాజేందర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మందమర్రి రూరల్ : వెంకటాపూర్‌లో..

కోటపల్లి : పారుపల్లిలో..

దుర్గాదేవి విగ్రహాల ప్రతిష్ఠాపన

చెన్నూర్‌టౌన్ : శోభాయాత్రలో నృత్యం చేస్తున్న మహిళలు



కోటపల్లిలో దుర్గామాతకు పూజలు చేస్తున్న భక్తులు

మందమర్రి : శ్రీవేంకటేశ్వరాలయంలో..

చెన్నూర్ టౌన్/మందమర్రి/కోటపల్లి, అక్టోబర్ 15 : చెన్నూర్‌తో పాటు వివిధ మండలాల్లో ఆదివారం దుర్గాదేవి విగ్రహాలను ప్రతిష్ఠించారు. కోలాటాలు, డీజే సిస్టం మధ్య ఆడిపాడుతూ మధ్యాహ్నం నుంచి ప్రారంభమైన శోభాయాత్ర సాయంత్రం వరకు కొనసాగింది. పలువీధులు, ఆలయాల్లో విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు రాత్రి ప్రత్యేక భజనలు, కూడళ్ల వద్ద నృత్యాలు చేశారు.

కొనసాగుతున్న జోనల్‌స్థాయి క్రీడా పోటీలు

పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులు

చెన్నూర్, అక్టోబర్ 15: చెన్నూర్‌లోని సాంఘిక సంక్షేమశాఖ గురుకుల (బాలికల) పాఠశాలలో జరుగుతున్న సాంఘిక సంక్షేమశాఖ గురుకుల (బాలికల) పాఠశాలల విద్యార్థునుల కాళేశ్వరం జోనల్ స్థాయి పోటీలు కొనసాగుతున్నాయి. మూడవ రోజైన ఆదివారం రోజున విదార్థునులకు అథ్లెటిక్స్‌తో పాటు పలు రకాల క్రీడా పోటీలను నిర్వహించారు. మూడవ రోజున అండర్-14,17,19 విభాగాల్లో విద్యార్థునులకు అథ్లెటిక్స్‌తో పాటు చెస్, క్యారం పోటీలను నిర్వహించారు. ఈ పోటీలో విజేతలుగా నిలిచిన విద్యార్థునులకు మోడల్స్‌ను బహూకరించారు. ఈ కార్యక్రమంలో రీజినల్ కో-ఆర్డీనేటర్ స్వరూపారాణి, ఎస్ఐ ఎస్ వెంకటేశ్వర్‌రావు, చెన్నూర్ పాఠశాల పిన్సిపాల్ బీ రాజమణి, జోనల్ పరిధిలోని పాఠశాలల ప్రిన్సిపాల్స్ బీఎం సువర్ణలత, బీ ప్రేమారాణి, జీ సంగీత పాల్గొన్నారు.

భవన నిర్మాణ సంఘం కార్యాలయం ప్రారంభం

కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న జిల్లా అధ్యక్షుడు దెబ్బటి శ్రీనివాస్

శ్రీరాంపూర్, అక్టోబర్ 15 : శ్రీరాంపూర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన భవన నిర్మాణ సంఘం కార్యాలయాన్ని ఆదివారం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు దెబ్బటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మక్కం మురళీ ప్రారంభించారు. శ్రీరాంపూర్ ఏరియా భవన నిర్మాణ సంఘం కమిటీని నియమించి జిల్లా అధ్యక్షుడు దెబ్బటి శ్రీనివాస్ ప్రకటించారు. అధ్యక్షుడిగా వడ్ల కొండ వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా ఏముర్ల కృష్ణ, ఉపాధ్యక్షులుగా పోగుల కిష్టయ్య, రాజారాం, సహాయ కార్యదర్శులుగా కాపరవేణి దేవేందర్, ముంజం పున్నం, సలహాదారులుగా అగ్గి రాములు, గన్నవరం భీమయ్య, ఆర్గనైజర్‌గా గంగారం బాలకృష్ణ, కార్యవర్గ సభ్యులుగా బొలవేన మొగిళి, వంగర సందీప్, ఎగూడ లింగయ్య, కామర్ల రాజలింగు, తుంగపిండి సమ్మయ్య, అలేటి రమేశ్, దేవండ్ల కిష్టయ్య, ఎం ప్రకాశ్, టేకుమట్ల లక్ష్మణ్, మధునయ్య, గడ్డం రాజారాం, డీ రవి, గణేశ్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మాటేటి మొండి, నాయకులు ధర్మన్న తదితరులు పాల్గొన్నారు.

గద్దర్, జహీద్ అలీఖాన్ సేవలు మరువలేనివి

సంస్మరణ సభలో అభివాదం చేస్తున్న నాయకులు

శ్రీరాంపూర్, అక్టోబర్ 15: ప్రజాస్వామ్య పరిరక్షణకు, స్వేచ్ఛా సమానత్వం కోసం నిరంతరం పోరాడిన వ్యక్తులు గద్దర్, జహీద్ ఆలీఖాన్ భారత్ బచావో జాతీయ కౌన్సిల్ సబ్యులు జైసింగ్ రాథోడ్ పేర్కొన్నారు. ఆదివారం నస్పూర్ కాలనీలోని ప్రెస్‌క్లబ్‌లో భారత్ భచావో జిల్లా కన్వీనర్ ఒడ్డెపెల్లి మనోహర్ అధ్యక్షతన ప్రజాకవి గద్దర్, లౌకిక ప్రజాస్వామిక వాది జహీద్ అలీఖాన్‌ల సంస్మరణ సభ నిర్వహించారు. ప్రజా కళామండలి జిల్లా అధ్యక్షుడు ఆడెపు సమ్మయ్య, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య కళాకారులు పాటలు అలరించాయి. ఈ సమావేశంలో ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు టీ శ్రీనివాస్, భారత్ బచావో జిల్లా నాయకులు సమ్ము రాజయ్య, గోపు సారయ్య, మద్దెల భవానీ, సామాజిక న్యాయ వేదిక జిల్లా కన్వీనర్ రంగు రాజేశం, నాయకులు మల్లయ్య, గుజ్జ ప్రభాకర్, కర్రె లచ్చన్న, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.